# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY



## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954



Cerculated by Hyderbad, Nalgonda, Nizambad, Warngall, Khammam, Rangareddy, Kamareddy, Medak, Adilabad,Manchiryal, KarimNagar

పబ్లిషర్: హైదరాబాద్ సంపుటి : 1 సంచిక : 14 శనివారం 24- 8-2024 పేజీలు : 4 వెల రూ.- 3





## ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ముఖ్యమంత్రి రేవంత్

మల్లికార్జున ఖర్గే, రాహుల్, కేసి వేణుగోపాల్‌తో భేటీ

మంత్రివర్గ విస్తరణ, పిసిసి చీఫ్ ఎంపికపై చర్చించినట్లు సమాచారం

న్యూఢిల్లీ,ఆగస్ట్2 **మనవెలుగు**
ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. శుక్రవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్‌తో తెలంగాణ పీసీసీ ప్రెసిడెంట్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. నూతన పీసీసీ ఎంపిక, క్యాబినెట్ విస్తరణ, వరంగల్లో సభ నిర్వహించే అంశాలపై రాహుల్ గాంధీతో నేతల చర్చించినట్లు తెలుస్తోంది. ఎస్సీ ,ఎస్టీ

- మిగతా 2లో పేజిలో



# టీ ఫైబర్‌కు వడ్డీలేని రుణం ఇవ్వండి

## రూ.1779 కోట్ల మేర వడ్డీ లేని రుణం

## కేంద్రమంత్రి సింధియాను కోరిన సిఎం రేవంత్

న్యూఢిల్లీ,ఆగస్ట్23 **మనవెలుగు**టీ ఫైబబైర్ ప్రాజెక్టును భారత్ నెట్ ఫేజ్ 3గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన డీపీఆర్‌ను ఆమోదించాలని కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కేంద్ర టెలికం, కమ్యునికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో భేటీ అయ్యారు. ఆప్టికల్ ఫైబర్ ద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలు,

## నేషనల్ కాన్ఫరెన్స్‌తో కాంగ్రెస్ పొత్తు

370 అధికారణ రద్దుపై ఈ వైఖరేంటి

కాంగ్రెస్ తీరును దుయ్యబట్టిన అమిత్ షా




## తప్పుడు ప్రచారాలతో జగన్ రాజకీయం

- అచ్చుతాపురం ఘటనపై అబద్దాలు తగవు
- ప్రభుత్వం తోణమే స్పందించి చర్యలు మంత్రి
- అచ్చన్నాయుడు వెల్లడి




## అనిల్ అంబానీపై సెబీ వేటు

- సెబి రూ.25 కోట్ల జరిమానా
-మరో 24 సంస్థలపైనా నిషేధం




## రుణమాఫీపై కావాలనే బిఆర్ఎస్ యాగీ

గతంలో లాగా అప్పులు చేసి పెట్టడం లేదు

కెసిఆర్ ప్రభుత్వంలా మోసం చేయట్లేదు

తన ఫామ్‌హౌజ్ అక్రమమైతే కూల్చేయవచ్చు

మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి



హైదరాబాద్,ఆగస్ట్23 **మనవెలుగు**
ప్రభుత్వం ఏర్పాటైన 100 రోజుల్లోనే 5 గ్యారంటీలు అమలు చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రూ.7 లక్షల కోట్లు అప్పులు ఉన్నప్పటికీ హామీలు అమలు చేశామన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటికి రాష్ట్రం రూ.7.19 లక్షల కోట్ల అప్పుల్లో ఉందన్నారు. ధనిక రాష్ట్రమని చెప్పి కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. మేం ఇతర ఖర్చులన్నీ తగ్గించుకొని ప్రజలకు రుణమాఫీ చేశాం. ఇప్పటికే 22 లక్షలమంది రైతులకు రూ.2 లక్షల లోపు రుణలు మాఫీ చేశాం. దేశంలో ఏ రాష్ట్రం కూడా చేయని విధంగా రుణమాఫీ చేశాం. ఇప్పటికే రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు జమయ్యాయి.

మిగతా 2లో

## సహనాన్ని పరీక్షిస్తే.. చర్యకు ప్రతిచర్య


- తుంగతుర్తి ఘటనలో పోలీసుల అత్యుత్సాహం
- జర్నలిస్టులను కూడా వదలడం లేదు
- రుణమాఫీ చారాణ వంతు కూడా కాలే
- డిజిపిని కలిసి ఫిర్యాదు చేసిన కెటిఆర్ బృందం



హైదరాబాద్,ఆగస్ట్23**మనవెలుగు** తమ సహనాన్ని పరీక్షిస్తే.. చర్యకు ప్రతిచర్య తప్పదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హెచ్చరించారు. రుణమాఫీపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరితే స్పందించలేదన్నారు. రుణమాఫీపై వాస్తవాలను బయటపెడుతున్నందుకు దాడులు చేస్తారా? అని ప్రశ్నించారు. కేటీఆర్‌తో పాటు పలువురు భారాస నాయకులు

## ఉక్రెయిన్ చేరుకున్న ప్రధాని మోడీ

జెలెన్స్కీతో భేటీ..స్మారక ప్రాంతం సందర్శన




## ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు మేం సిద్ధం



- తెలంగాణలో జాతీయ క్రీడకు అవకాశం
- గతంలో నిర్వహించిన అనుభవం ఉంది
- కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయతో సిఎం రేవంత్

వివరాలు 2లో

మన తెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
శనివారం 24 ఆగష్టు 2024

## నేషనల్ కాన్ఫరెన్స్‌తో కాంగ్రెస్ పొత్తు

న్యూఢిల్లీ,ఆగస్ట్23 జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవడంపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు తీవ్ర విమర్శలు గుప్పించారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఎన్నికల మేనిఫెస్టోలో చెబుతున్న కీలకాంశాలపై కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏమిటని నిలదీశారు.కాంగ్రెస్ పార్టీ అధికార దాహంతో పదేపదే దేశ సమైక్యత, భద్రతను ప్రమాదంలోకి నెట్టేస్తోంది. అబ్దుల్లా కుటుంబ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్‌తో జమ్మూకశ్మీర్‌లో పొత్తు పెట్టుకోవడం ద్వారా మరోదారి ఆ పార్టీ దురుద్దేశం బయటపడిందని అమిత్‌షా శుక్రవారంనాడు ఒక ట్వీట్‌లో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీకి 10 ప్రశ్నలు గుప్పించారు.
జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక జెండా ఉండాలనే నేషనల్ కాన్ఫరెన్స్ వాగ్దానానికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుందా? అని అమిత్‌షా ప్రశ్నించారు. 370వ అధికరణ, 35ఎను పునరుద్ధరిస్తామని ఎన్‌సీ గట్టిగా చెబుతోందని, కాంగ్రెస్ పార్టీ ఈ చర్యను సమర్ధిస్తుందా? జమ్మూకశ్మీర్‌ను తిరిగి ఉగ్రవాదం, అంశాతి వైపు నెట్టేయాలనుకుంటోందా? అని మరో సూటి ప్రశ్న వేశారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను రద్దు చేస్తూ బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం 2019లో కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ భద్రత, సమగ్రతకు ఈ చర్య తప్పనిసరి అని పేర్కొంది. పాకిస్థాన్‌తో చర్చలు జరపడంపై కాంగ్రెస్-ఎన్‌పీ కూటమి వైఖరిని కూడా అమిత్‌షా తన పోస్ట్‌లో ప్రశ్నించారు.ఐ

## తప్పుడు ప్రచారాలతో జగన్ రాజకీయం

శ్రీకాకుళం,ఆగస్ట్23 అబద్దాలే జన్మనక్షత్రం, తప్పుడు ప్రచారాలు లక్ష్యంగా మాజీ సీఎం జగన్ వ్యవహరిస్తున్నారని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శలు చేశారు. ఆయన అబద్దాలు నమ్మమని ముఖం మీద కొట్టి 11 సీట్లకు పరిమితం చేసినా జగన్ వైఖరిలో ఎటువంటి మార్పు రాలేదని ఆరోపణలు చేశారు. విశాఖ అచ్యుతాపురం సెజ్ ప్రమాద ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు అన్ని విధాలా అండగా ప్రభుత్వం నిలబడిందన్నారు. కూటమి ప్రభుత్వంపై జగన్ రెడ్డి నిస్సిగ్గుగా దుష్ప్రచారం చేస్తున్నారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ప్రమాదంలో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ పరిహారం అందించి అన్నివిధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే ధర్నా చేస్తానని జగన్‌రెడ్డి ప్రకటించడం దేనికి సంకేతం? అని ప్రశ్నించారు. ఈ సంఘటన జరిగిన నిమిషాల వ్యవధిలోనే ప్రభుత్వ యంత్రాంగం, అంబులెన్స్‌లు వచ్చి వైద్యం అందిస్తే ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందలేదని జగన్ ఏ విధంగా మాట్లాడతారు? అని అచ్చెన్నాయుడు నిలదీశారు.
ఎల్జీ పాలిమర్స్ ప్రమాద సమయంలో జగన్ ప్రకటించిన పరిహారం పూర్తి స్థాయిలో అందలేదని గుర్తుచేశారు. ఈ దుర్ఘటన జరిగిన తర్వాత 15 రోజుల వ్యవధిలో చనిపోయిన ముగ్గురికి రూ.లక్షతో పరిహారం సరిపెట్టిన విషయం వాస్తవం కాదా? అని నిలదీశారు. ప్రమాదంలో నష్టపోయిన వారిని ఆదుకోవాలని నిరసన తెలియజేసిన 30 మందిపై గోపాలపట్నం స్టేషన్‌లో కేసు పెట్టింది జగన్‌రెడ్డి కాదా? అని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు
. వైసీపీ హయాంలో పరిహారాల కోసం రో÷-డడెక్కని బాధితులెవరైనా ఉన్నారా? అని నిలదీశారు. ద్విచక్ర వాహనాలపై రోగులను ఆస్పత్రులకు తీసుకెళ్లిన సంఘటనలు వైసీపీ హయాంలో కోకొల్లలు చోటు చేసుకున్నాయని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు.

## ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ముఖ్యమంత్రి రేవంత్

,బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతల్లో ఒకరికి పీసీసీ పదవి దక్కే అవకాశం ఉంది. అలాగే క్యాబినెట్ విస్తరణలో పలు సామాజిక వర్గాలను తీసుకునే అంశంపైనా చర్చిస్తున్నట్లు సమాచారం. ఈ నెలలోనే వరంగలలో సభ పెట్టే యోచనలో తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సభకు రాహుల్ గాంధీ రావాలని నేతలు కోరనున్నారు. సీఎం దక్షిణ తెలంగాణకి చెందిన వ్యక్తి కావడంతో ఉత్తర తెలంగాణ నేతకి పీసీసీ చీఫ్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని సమాచారం. సీఎం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలకే పీసీసీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల నుంచి ఒక్కో పేరుతో షార్ట్ లిస్ట్ సిద్ధం చేసినట్టు సమాచారం. ఎస్సీ సామాజికవర్గం నుంచి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్.. ఎస్టీ సామాజిక వర్గం నుంచి బలరాం నాయక్.. బీసీ సామాజిక వర్గం నుంచి మధు యాష్కీ పీసీసీ చీఫ్ రేసులోకి వచ్చారు. మరి వీరిలో ఎవరికి పదవి దక్కుతుందో చూడాలి. దాదాపుగా నేడు అధిష్టానం ఖరారు చేస్తుందని అంతా భావిస్తున్నారు.అలాగే కేబినెట్ విస్తరణపై కూడా అధిష్టానంతో చర్చిస్తున్న నేపథ్యంలో... తాజాగా మంత్రి మండలిలోకి మరో నలుగురిని తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మంత్రి పదవులను ఆశిస్తున్న వారి జాబితా అయితే చాలా పెద్దగానే ఉంది. మంత్రి పదవులను ఆశిస్తున్న వారిలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, శ్రీహరి ముదిరాజ్, సుదర్శన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బాలునాయక్, రామచంద్రనాయక్ తదితరులున్నారు. కొత్తగా కోదండరామ్ ఎమ్మెల్సీ కావడంతో ఆయనకు కూడా అవకాశం ఉందని అంటున్నారు.


## ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు మేం సిద్ధం

న్యూఢిల్లీ,ఆగస్ట్23 ఒలింపిక్స్, ఆసియన్, కామన్‌వెల్త్ గేమ్స్ వంటి జాతీయ, అంతర్జాతీయ క్రీడలు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర క్రీడల శాఖ మంత్రి మనసుఖ్ మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు హైదరాబాద్ ను వేదిక చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్రమంత్రి మనసుఖ్ మాండవీయాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి సీఎం భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు తెలంగాణలో ఉన్నాయని
కేంద్ర మంత్రి మాండవీయకు తెలిపారు. హైదరాబాద్‌లోని స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈత కొలనులు, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాలు, సింథటిక్ అ÷-లథెటిక్ ట్రాక్స్, ఫుట్‌బాల్ గ్రౌండ్స్, స్కేటింగ్ ట్రాక్స్, వాటర్ స్పోర్ట్స్, ఇతర క్రీడలకు సంబంధించీ వసతులు ఉన్నాయని సీఎం వివరించారు. 2002లో నేషనల్ గేమ్స్, 2003లో ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, 2007లో ప్రపంచ మిలటరీ గేమ్స్ హైదరాబాద్ వేదికగా జరిగిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు.

# సహనాన్ని పరీక్షిస్తే.. చర్యకు ప్రతిచర్య

డీజీపీని కలిశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఫిర్యాదు చేశారు. గురువారం తిరుమలగిరిలో భారాస ధర్నా శిబిరంపై కాంగ్రెస్ నేతలు దాడి చేశారని డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. శిబిరాన్ని పోలీసులే తొలగించారని ఆరోపించారు. రాష్ట్రంలో బాంబుల సంస్కృతి మళ్లీ వచ్చిందని డీజీపీకి చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లా డు తూ.. కాంగ్రెస్ నేతలు చారాణా కూడా రుణమాఫీ కూడా చేయలేదు. అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఫిర్యాదు చేశాం. అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుంచుకోవాలి. భవిష్యత్‌లో చర్యకు ప్రతిచర్య ఉంటుందని కేటీఆర్ అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌కు దమ్ముంటే.. చలో ఢిల్లీ కాదు.. చలో పల్లె చేపట్టాలని సవాల్ విసిరారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. రుణమాఫీ కాక లక్షలాది రైతులు రగిలిపోతుంటే.. వారివైపు కన్నెత్తి కూడా చూడకుండా హస్తిన యాత్రలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఒకటి కాదు.. రెండుకాదు.. ఎనిమిది నెలల్లో.. ఏకంగా 20 సార్లు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడతారా..? రిమోట్ కంట్రోల్ పాలనతో రైతులను బలి చేస్తారా..? అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎన్నికల్లో అన్నీ గాలి మాటలు చెప్పారు.. గద్దెనెక్కగానే గాలిమోటర్లలో ఊరేగుతున్నారు.. మీ యాత్రలతో తెలంగాణ ప్రజలకు ఒరిగిన ప్రయోజనమేంటి..? అని కేటీఆర్ విమర్శించారు. అన్నదాతలను ఆగంచేసి.. దేశ రాజధాని చుట్టూ ప్రదక్షిణలు చేస్తే.. రైతుల తండ్లాట తీర్చేదెవరు.. రుణమాఫీ పూర్తి చేసెదెవరు..?? అధిష్టానం మెప్పు కోసం పగలూ రాత్రి తపన తప్ప..అన్నం పెట్టే రైతుల తిప్పల గురించి ఆలోచించే తీరిక లేదా..అని ప్రశ్నించారు. రైతులకేమో మాయమాటలు.. ఢిల్లీ పెద్దలకు మాత్రం మూటలా..20 సార్లు చేపట్టిన ఢిల్లీ యాత్రలతో తెలంగాణకు దక్కింది.. గుండుసున్నా. ఓవైపు డెంగీ మరణాలు.. మరోవైపు పెరుగుతున్న నేరాలు.. ఇంకోవైపు అన్నదాతల ఆందోళనలు.. గాడితప్పిన పాలనతో.. రాష్ట్రమంతా అట్టుడుకుతున్న ఈ విపత్కర పరిస్థితుల్లో.. ముఖ్యమంత్రి, మంత్రులు ఉండాల్సింది.. ఢిల్లీలో కాదు.. తెలంగాణ గల్లీల్లో.. రాష్ట్రాన్ని గాలికొదిలేసి.. అన్నదాతలను అరిగోస పెట్టి.. హైకమాండ్ ఆశీస్సుల కోసం ప్రతిక్షణం పాకులాడితే.. తెలంగాణ సమాజమే ఏదోరోజు కుర్చీ లాగేయడం తథ్యం అని కేటీఆర్ హెచ్చరించారు. కెటిఆర్ వెంట ఎమ్మెల్యేలు జగదీవ్ రెడ్డి, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్ తదితరులు ఉన్నారు. ఇదిలావుంటే తుంగతుర్తి రైతులపై, సీఎం రేవంత్ సొంతూరు కొండారెడ్డిపల్లిలో జర్నలిస్టులపై జరిగిన దాడులపై డీజీపీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫిర్యాదు చేశారు. దాడులకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. కొండారెడ్డిపల్లిలో రుణమాఫీ కవరేజ్ కోసం వెళ్లిన మహిళా జర్నలిస్ట్‌లపై దాడి జరిగిన విషయం విదితమే. దోషులను గుర్తించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని మహిళా జర్నలిస్టులు కూడా డీజీపీని కలిసి వినతి పత్రం అందజేశారు. బాధిత జర్నలిస్టులు శుక్రవారం డీజీపీని కలిసి పరిస్థితిని వివరించారు

## ఉక్రెయిన్ చేరుకున్న ప్రధాని మోడీ



కీవ్,ఆగస్ట్23 భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. భేటీలో ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని అమరుల స్మారక ప్రాంతానికి చేరుకున్న మోదీకి జెలెన్‌స్కీ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మోదీని అలిగనం చేసుకొని అక్కడి నుంచి రష్య దాడిలో మరణించిన చిన్నారుల స్మారక ప్రాంతానికి తీసుకొళ్లారు. వెళ్లే సమయంలో జెలెన్‌స్కీ భుజంపై చేతులు వేసిన మోదీ ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. అక్కడ మరణించిన చిన్నారులకు మోదీ నివాళులర్పించారు. ఆ తర్వాత రష్యా దాడితో దెబ్బతిన్న ఉక్రెయిన్‌లో ఎలాంటి పరిణామలు చోటు చేసుకున్నాయి. ఎంత మేరకు చిన్నాభిన్నామైందో తెలుపుతూ స్థానిక మ్యూజియంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. కాగా, రష్యా-ఉక్రెయిన్ సంక్షోభం పరిష్కార మార్గాలపై ఇరువురు నేతలు చర్చించనున్నారు. అంతకుముందు రెండు రోజుల పోలెండ్ పర్యటనను ముగించుకున్న ప్రధాని మోదీ.. అక్కడి నుంచి 10 గంటల పాటు రైల్‌ఫోర్స్ వన్ రైలులో ప్రయాణించి ఉక్రెయిన్ చేరుకున్నారు. రష్యా-ఉక్రెయిన్.. పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్న దేశాలు. అలాంటి దేశాల మధ్య యుద్ధం ఆపే దిశగా ప్రధాని మోదీ శాంతిమంత్రమెయ్యాలని చూస్తున్నారు. అందుకే రష్యాలో పర్యటించిన ఆరు వారాల తర్వాత ఉక్రెయిన్‌లో పర్యటిస్తున్నారు. 22వ ఇండియా-రష్యా శిఖరాగ్ర సమావేశానికి పుతిన్ ఆహ్వానంతో ఈ ఏడాది జులై 8న మాస్కోలో పర్యటించారు ప్రధాని మోదీ. ఈ సందర్భంగా పుతిన్‌ను మోదీ ఆత్మీయంగా అలింగనం చేసుకోవడం, వారిరువురూ ఆప్యాయంగా మాట్లాడుకున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో మోదీ రష్యా వైపు ఉన్నారన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. మోదీ రష్యా పర్యటించిన రోజే కీవ్‌లోని ఓ ఆస్పత్రిలో దాడి జరిగింది. రష్యా జరిపిన దాడిలో 37 మంది చిన్నారులు మృతి చెందారు. వారి మరణంపై ఆగ్రహం వ్యక్తం చేసిన జెలెన్‌స్కీ మోదీపై విమర్శలు గుప్పించారు. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య నాయకుడు అక్కడికి వెళ్లి ప్రపంచంలోని అతిపెద్ద క్రిమినల్‌ను కౌగిలించుకోవడం చాలా బాధకరం అని వ్యాఖ్యానించారు. అయినప్పటికీ సమస్యను పరిష్కరించుకోవాలంటే ఘర్షణకు దిగకుండా.. చర్చలు జరిపి పరిష్కరించుకోవాలని మొదటి నుంచి రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య సఖ్యత కోరుకుంటున్న మోదీ..

## అనిల్ అంబానీపై సెబీ వేటు

ముంబై,ఆగస్ట్23: ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీపై మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబీ.. సెక్యూరిటీస్ మార్కెట్ల నుంచి ఐదేళ్ల పాటు నిషేధం విధించింది. 'రిలయన్స్ హోమ్ ఫైనాన్స్' లో కీలకంగా వ్యవహరించిన మాజీ అధికారులు, మరో 24 సంస్థలకూ నిషేధాన్ని వర్తింపజేస్తున్నట్లు శుక్రవారం వెల్లడించింది. నిధుల మళ్లింపు ఆరోపణల నేపథ్యం లోనే ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది.అనిల్ అంబానీపై సెబీ రూ.25 కోట్ల జరిమానా కూడా విధించింది. సెక్యూరిటీ మార్కెట్లతో సంబంధం ఉండే ఎలాంటి కార్యకలాపాల్లోనూ పాల్గొనొద్దని ఆంక్షలు విధించింది. ఏ నమోదిత కంపెనీ, సెబీలో రిజిస్టర్ అయిన మధ్యవర్తిత్వ సంస్థల్లో డైరెక్టర్ సహా ఎలాంటి కీలక పదవుల్లో ఉండొద్దని ఆదేశించింది.

## విశాఖ తీరంలో కాంక్రీట్ నిర్మాణాలపై తీసుకున్న చర్యలేంటి?: హైకోర్టు




అమరావతి: విశాఖ సీఆర్‌జడ్ ప్రాంతంలో నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని అధికారులను హైకోర్టు ప్రశ్నించింది. వెంటనే స్టేటస్ రిపోర్టు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది.సీఆర్‌జడ్ -1 ప్రాంతంలో కాంక్రీట్ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది.విశాఖ జిల్లా భీమునిపట్నం పరిధిలో సీఆర్‌జడ్ నిబంధనలు ఉల్లంఘించి కాంక్రీట్ నిర్మాణాలు జరుగుతున్నాయని పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు.

## టీ ఫైబర్‌కు వడ్డీలేని రుణం ఇవ్వండి

(మొదటి పేజి (తరువాయి)

మండలాలు, జిల్లాలకు నెట్‌వర్క్ కల్పించడమే టీ ఫైబర్ లక్ష్యమని కేంద్ర మంత్రికి వివరించారు. 65,000 ప్రభుత్వ సంస్థలకు జీ2జీ, జీ2సీ సేవలు అందించడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 63 లక్షల గృహాలకు, పట్టణ ప్రాంతాల్లో 30 లక్షల గృహాలకు నెలకు కేవలం రూ.300కే ఇంటర్నెట్, కేబుల్ టీవీ, ఈ -ఎడ్యుకేషన్ సేవలు అందించడం టీ ఫైబర్ లక్ష్యమని చెప్పారు. టీ ఫైబర్ అమలుకుగానూ జాతీయ ఆప్టికల్ ÷బైర్ నెట్ వర్క్ (ఎన్‌ఎఫ్‌ఓఎన్) మొదటి దశ మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి త్వరగా అందించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఎఫ్‌ఓఎన్ మొదటి దశ నుంచి భారత్ నెట్ మూడో దశకు మార్చడానికి తెలంగాణ గవర్నమెంట్ పంపించిన డీపీఆర్‌ను ఆమోదించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న భారత్ నెట్ ఉద్యమి ప్రోత్సాహక పథకాన్ని టీ ఫైబర్ కు వర్తింపజేయాలన్నారు. అదే విధంగా.. టీ ఫైబర్ ఇంప్లిమెంట్‌కు రూ.1779 కోట్ల మేర వడ్డీ లేని దీర్ఘకాలిక రుణాన్ని ఇవ్వాలని ఈ సందర్భంగా జ్యోతిరాదిత్యా సింధియాకు సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు.

## రుణమాఫీపై కావాలనే బిఆర్ఎస్ యాగీ

(మొదటి పేజి (తరువాయి)

మిగిలిన రైతుల ఖాతాల్లో మరో రూ.12 వేల కోట్లు త్వరలోనే వేస్తాం. గత కేసీఆర్ ప్రభుత్వంలా మేం మోసం చేయట్లేదు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను రెండుసార్లు మోసం చేసింది. రూ.లక్ష రుణమాఫీ విడతల వారీగా చేస్తామని చెప్పి ఐదేళ్లలో కూడా చేయకుండా.. ఎన్నికల ముందు కొందరికే రుణమాఫీ చేశారు.
చేసిన మంచి పనిని కూడా మేం ప్రచారం చేసుకోలేదు. గత ప్రభుత్వంలా ప్రచారం కోసం రూ.వేల కోట్లు వృథా చేయడం లేదని అన్నారు. ఉచిత విద్యుత్ కోసం రూ.42 లక్షల దరఖాస్తులు మాత్రమే సరిగా ఉన్నట్లు గుర్తించాం. తప్పులు సవరించి మరో 7 లక్షల మందికిపైగా ఉచిత విద్యుత్ వర్తింప చేస్తున్నాం. ఉచిత కరెంట్, గ్యాస్ రాయితీ లబ్దిదారుల సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. దరఖాస్తుల్లో తప్పులు సవరించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. వ్యవసాయ రుణం రూ.2 లక్షలకు పైగా ఉన్నవారి ఖాతాల్లో నిధులు వేయలేదు. రూ.2 లక్షలకు పైన ఉన్న మొత్తాన్ని చెల్లించాలని రైతులకు సూచించాం. ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని మేం పదే పదే చెప్పాం. దానిని దృష్టిలో ఉంచుకొని భారాస నాయకులు విమర్శలు చేస్తున్నారు. 18 రాష్ట్రాల రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి.. కొత్త ఆర్వోఆర్ తీసుకొస్తున్నాం. తెలంగాణ ఆర్వోఆర్.. దేశానికే మోడల్‌గా నిలుస్తుందని అన్నారు. హైడ్రాను మంచి ఉద్దేశంతోనే తెచ్చాం. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలోని నిర్మాణాలకు అనుమతించేది లేదు. అలాంటి కట్టడాలను కూల్చివేస్తున్నాం. అవన్నీ గత ప్రభుత్వ హయాంలో జరిగిన నిర్మాణాలు.
హిమయత్ సాగర్ ప్రాంతంలో ఎఫ్‌టీఎల్ పరిధిలో నా ఫామ్‌హౌజ్ ఉందని భారాస మీడియా బురద జల్లుతోంది. కేటీఆర్, హరీశ్‌రావుకు సవాల్ చేస్తున్నా.. నా ఇల్లు అక్రమంగా ఉంటే.. వెంటనే కూల్చివేయాలని హైడ్రా కమిషనర్‌ను ఆదేశిస్తున్నా. మా అధికారులకు బదులు మీరే వెళ్లి కొలవండి. అక్రమం అని తేలితే.. కూల్చేయండని పొంగులేటి అన్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
శనివారం 24 ఆగష్టు 2024

## జిల్లా కేంద్రంలో రోడ్డుపై తుపాకీ కలకలం

వరంగల్, ( మన వెలుగు ) ఆగస్టు 23 :
వరంగల్ జిల్లా కేంద్రంలోని ఎంజీఎం జంక్షన్ లో గన్ ను పారేసుకున్నాడు ఓ సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్, ఈ సంఘటన శుక్రవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. వరంగల్ ఎంజీఎం జంక్షన్ యూనివర్సిటీ పరిధిలో ఉన్న బెటాలియన్ ను తరలించే క్రమంలో రోడ్డు పైన గన్ పడిపోయినట్టు తెలుస్తుంది. ఆ తుపాకి గుర్తించిన వరంగల్ మహానగరపాలక సంస్థ పారిశుద్ధ కార్మికుడు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. ఆ తుపాకీని వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ కు అందించాడు. వరంగల్ మహా నగరపాలక సంస్థ పారిశుద్ధ కార్మికుడు. ఇక తుపాకీ సమాచారాన్ని పోలీసులకు చేరవేశారు వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే. ఇక దీనిపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

## పోలీసులమంటూ వృద్ధుడి నుండి బంగారం చోరీ



జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 23 : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ కేంద్రంలోని ఇందిరా రోడ్డు ప్రాంతంలో మిట్టపల్లి భూమయ్య అనే వృద్ధుని నుండి గుర్తు తెలియని దుండగులు శుక్రవారం బంగారం చోరీ చేశారు. టీవీఎస్ ఎక్సెల్ పై వెళ్తున్న వృద్ధుడిని దుండగులు అపి తాము పోలీసులమంటూ చెప్పి వృద్ధుని మెడలో ఉన్న బంగారం గొలుసు, ఉంగరం ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపాడు. దుండగులు అపహరించిన బంగారం ఒకటిన్నర తులం ఉంటుందని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు.సిసి కెమెరా ఫుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు. సదరు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అభిప్రాయ సేకరణ వాయిదా

### జిల్లా కలెక్టర్ సంతోష్



గద్వాల్ , ( మన వెలుగు ) ఆగస్టు 23 :నూతనంగా ఏర్పాటు చేయనున్న రెవెన్యూ యాక్ట్ (ఆర్ ఓ ఆర్ ) చట్టం 2024 పై అభిప్రాయ సేకరణ కొసం జిల్లాలోని మేధావులు, సీనియర్ సిటిజెన్లతో శుక్రవారం నిర్వహించడానికి ఏర్పాటు చేసిన సమావేశం అనివార్య అకరణాల వల్ల నేడు సాయంత్రం 4 గంటలకు మార్చుబడినట్లు జిల్లా కలెక్టర్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. విషయాన్ని జిల్లాలోని మేధావులు, సీనియర్ సిటిజన్ లు తదితరులు అందరూ గమనించగలరని తెలుపుతూ, ఈ సమావేశాన్ని నేడు సాయంత్రం 4 గంటలకు కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించే సమావేశంలో సీనియర్ సిటిజన్లు, మేధావులు, రైతు సంఘాల సభ్యులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, రిటైర్డ్ రెవెన్యూ అధికారులు హాజరై తమ అమూల్యమైన సూచనలు, సలహాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## వార్డ్ బాయ్,పేషంట్ కేర్ సిబ్బంది లేక సివిల్ ఆస్పత్రిలో రోగుల దుస్థితి



జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 23 :
వాస్తవానికి ఓ మ్యాన్ పవర్ ఏజెన్సీ పరిధిలో సుమారు 18 మంది సిబ్బందిని పేషంట్ కేర్ విధుల నిర్వహణకై నియమిం చుకున్నట్లుగా సమాచారం. కానీ అత్యంత రద్దీ ఉన్న జగిత్యాల సివిల్ ఆస్పత్రి లో, కేవలం 6 మంది మాత్రమే పేషంటు కేర్ సిబ్బంది గా పనిచేయడం పలు అనుమానాల కు దారితీస్తోంది. గాయాలకు కట్టు కట్టించుకోవడానికి వచ్చిన పేషెంట్లు వార్డ్ బాయ్ లేక మూడు గంటలు వేచి ఉన్నప్ప టికినీ సేవలు అందకపోవడంతో అక్కడే ఉన్న సిబ్బందిని అడగగా ఒక వార్డ్ బాయ్ మాత్రమే ఉన్నాడు,తనుకూడా ఇప్పుడు పోస్టుమార్టం పనులు ఉండడంతో అందుబాటులో లేదని తెలుపగా అక్కడే ఉన్న నర్సింగ్ ఆఫీసర్ చొరవ తీసు కొని గాయాలకు కట్టు కట్టి పంపించాడు. ఆ క్రమంలో సివిల్ ఆస్పత్రిలో బిపి చెక్ చేయించుకోవడానికి వచ్చిన ఓ వ్యక్తి అకస్మాత్తుగా కుప్పకూలిపోవడంతో రూమ్ నెంబర్ 11, పలు రోగాలకు ఓపిలు చూసే ప్రాంతంలో పేషంట్ కేర్ సిబ్బంది కనీసం ఒక్కరైనా లేక, సంబంధిత పేషంట్ కేర్ సిబ్బందికి చరవాని ద్వారా సంప్రదించినప్పటికినీ స్పందించకపోవ డంతో కుప్పకూలన వ్యక్తిని అత్యవసర విభాగానికి తీసుకొని పోవడానికి కాలయాపన జరగడంతో, వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు.

# వృద్ధులను పోషించకపోతే చట్టపర చర్యలు

### మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్



మెట్ పల్లి, ( మన వెలుగు ) ఆగస్టు 23 :
వయోవృద్ధులైన తల్లిదండ్రుల పోషణ,సంరక్షణ, భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల పోషణ,సంక్షేమ చట్టం పై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ జిల్లా అసోసియేషన్ ముద్రించిన వయోధికుల సంక్షేమ,రక్షణ చట్టం 2007 నియమావళి 2011 చట్టం సంక్షిప్త సమాచార అవగాహన పత్రికలను సీనియర్ సిటీజేన్స్ పిలుపు పుస్తకాలను మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లా డుతూ... తల్లిదండ్రులైన వయో వృద్ధులను పోషించక నిరాదరిస్తున్న,వేధిస్తున్న వారిపై తమకి ఫిర్యాదులు చేయవచ్చన్నారు. వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందన్నారు. జిల్లాలో వయోధికుల రక్షణ,నిరాదరణ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను, మెట్ పల్లి డివిజన్ పరిధి లో సేవలను అందిస్తున్న సీనియర్ సిటీజన్స్ డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,డివిజన్ కార్యవర్గ ప్రతినిధులను ఆర్డీవో అభినందించారు.సీనియర్ సిటిజెన్ల రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల,మెట్ పల్లి,కోరుట్ల డివిజన్ లో వయోవృద్ధుల కేసుల పరిష్కారంలో రాష్టంలోనే నెంబర్ వన్ గా జగిత్యాల జిల్లా నిలిచిందన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వయోవృద్ధుల చట్టం పకడ్బందీగా అమలుకు జిల్లా కలెక్టర్లకు,పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారన్నారు. కోటి రూపాయల నిధులతో జగిత్యాల జిల్లా కేంద్రంలో చేపట్టిన వృద్ధాశ్రమ నిర్మాణం పట్ల రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి,
మంత్రి సీతక్కకి కృతజ్ఞతలు తెలిపారు. వయోవృద్ధుల చట్టం లోని అంశాలను వివరించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి, ,మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జెల బుచ్చిరెడ్డి, మద్దెనపల్లి స్వామి,డివిజన్, మండలాల ,గ్రామాల సీనియర్ సిటిజెన్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జీవదాన్ యాజమాన్యంపై చైర్మన్ అగ్రహాం

### కంపుకొడుతున్న టాయిలెట్ లు -లి పాఠశాలలో రిజిస్టర్స్, ఇతర తనిఖీలకు అడ్డు పడ్డ నిర్వాహకులు

కామారెడ్డి, ( మన వెలుగు ) ఆగస్టు 23 :
జిల్లా కేంద్రంలోని దేవుని పల్లి రోడ్డులో గల జీవదాన్ హైస్కూల్ ను మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియా చంద్రశేఖర్ రెడ్డి, కమిషనర్ సుజాత, సిబ్బంది తో కలిసి ఆకస్మికంగా తనిఖీల నిమిత్తం వెళ్లారు. శు క్రవారం జీవదాన్ పాఠశాలకు అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీలకు వెళ్లిన సమయంలో పలు విషయాలు బహిర్గతం కావడంతో మునిసిపల్ చైర్మన్ గడ్డం ఇండప్రియ, కమిషనర్ లు యాజమాన్యం తిరుపై అగ్రహం వ్యక్తం చేశారు.



జీవదాన్ పాఠశా లలో ఉపాధ్యాయుల,, సిబ్బందికి సంబందించిన బాత్ రూమ్స్, టాయిలెట్స్ సక్రమంగా ఉండగా విద్యారు ్ధలకు సంబందించిన టాయిలెట్స్ మురికి కూపంగా, దుర్గంగద భరీతంగా ఉండటంపై మున్సిపల్ చైర్మన్ యాజమాన్యంపై అగ్రహం వ్యక్తం చేశారు. టాయిలెట్స్ ఇలాగే ఉంచుతారా అంటూ అసహనం వ్యక్తం చేసి వెంటనే బాత్ రూమ్స్, టాయిలెట్స్ క్లినింగ్ చేయించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకనుగుణంగా టాయిలెట్స్ లేకపోవడంపై ప్రశ్నించారు. విద్యా ్థనిలకు సౌకర్యాలు లేకపోవడం తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫీజులు వసూళ్ల మీద ఉన్న శ్రద్ధ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని మున్సిపల్ చైర్మన్ ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలకూ రికార్డ్స్, రిజిస్టర్, విద్యార్థుల సంఖ్యలకు సంబందించిన రికార్డ్స్ చూయిం చాలని ప్రిన్సిపాల్ ను కోరగ చూయించకపొగ నిర్లక్ష్య సమాధానాలు చెప్పడంపై ఈ విషయమై విద్యాశాఖ అధికారులకు మున్సిపల్ చైర్మన్ ఫోన్ లో ఫిర్యాదు చేశారు. పాఠశాలలో జరుగుతున్న అక్రమాలు, మౌలిక వసతుల సమస్యలపై విద్యాశాఖ చర్యలు తీసుకో వాలని, నిర్లక్ష్యపు సమాధానాలు చెప్తున్న యాజమా న్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫోన్ లో మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియా ఫిర్యాదు చేశారు. విద్యార్థుల తల్లీ దండ్రులు సైతం పాఠశాలలో వసతులపై తెల్సుకోవాలని సూచించారు.

చైర్మన్ వెంట,ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు ,ఎంఈఓ ఎల్లయ్య,అగ్నిమాపక అధికారి సుధాకర్, మున్సిపల్ కమిషనర్ సుజాత మరియు జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పుట్టిన ఊళ్లో మహిళా జర్నలిస్ట్ లను కొట్టి, అసభ్యంగా ప్రవర్తిస్తారా...?

**ఇదేనా ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్ట్ లకు రక్షణ**

**లి వందశాతం రుణమాఫీ నిజమైతే...అంత భయమెందుకు**

**లి మహిళ జర్నలిస్ట్ లపై దాడి చేసిన వాళ్లపై కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని**

**లి మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల.**



నాగర్ కర్నూల్, ( మన వెలుగు ) ఆగస్టు 23 : రైతు రుణమాఫీ అసలు వాస్తవాలను ప్రజలకు చూపించేందుకు సీఎం సొంత ఊరు కొండారెడ్డిపల్లికి వెళ్లిన మహిళా జర్నలిస్టులు సరితా, విజయారెడ్డిపై సీఎం అనుచరులు దాడి చేయటాన్ని బాసు శ్యామల తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బాసు శ్యామల మాట్లాడుతూ...విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్ట్ లపై దాడి చేయటం హేయమైన చర్య అని మండిపడ్డారు. ఇందిరమ్మ పాలనగా ఫోజులు కొట్టే రేవంత్ రెడ్డి మీ పాలనలో మహిళా జర్నలిస్టులకే రక్షణ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఇద్దరు మహిళ జర్నలిస్ట్ లు ఏం తప్పు చేశారని,కొండారెడ్డి పల్లెలలో రైతులకు రుణమాఫీ జరిగిందా అని తెలుసుకోవటానికి వెళితే కాంగ్రెస్ గుండాలు దాడి చేయటమేమిటనీ ప్రశ్నించారు. ఆడపిల్లలని కూడా చూడకుండా బురదలో నూకేసి, కొట్టి, అసభ్యంగా ప్రవర్తించి వాళ్లకు అవమానం చేయటం ఎంత హేయమని అన్నారు. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే...రుణమాఫీ వంద శాతం చేసింది నిజమైతే ఎందుకు భయం ఎందుకు నువ్వు పుట్టిన ఇంటి ముందట ఇద్దరు ఆడబిడ్డలకు అవమానం చేశావని ప్రశ్నించారు. మహిళా జర్నలిస్టులపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపైన వెంటనే కేసులు నమోదు చేసి వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా కమిషన్ కూడా ఈ దాడిపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
శనివారం 24 ఆగస్టు 2024

# SSR 2025 లో భాగంగా ఇంటింటికి వెళ్లి ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్



కత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో కత్బుల్లాపూర్ మునిసిపల్ కార్యక్రమం లో అందరు సూపర్ వైజర్ మరియు బూత్ లెవెల్ ఆఫీసర్స్ తో సమావేశం నిర్వహించడం జరిగింది %వా=% 2025 లో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్స్ ఇంటింటికి వెళ్లి ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ చేయడం జరుగుతుంది, %ఐమ్ఫ్ష్ర, వాష్ట్రఅట్వ౦% మరియు %అవష జశీవతీం% గుర్తించడం జరుగుతుంది ఈ సమావేశం లో శ్రీ %ఎ% నర్సింహా, %జు=వా% గారు మరియు %వీణ% రహమాన్, %వీ=వా% గారు పాల్గున్నారు.

# ఆమె వేదన ఎవరికీ వినిపించలేదా?

## అనుమానాలు రేకెత్తిస్తున్న తలుపు గొళ్లెం



కోల్‌కతా: యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన కోల్‌కతా వైద్య విద్యార్థిని కేసులో విచారణ చేస్తోన్న సీబీఐ పలు కీలక అంశాలు వెల్లడించింది. సెమినార్ హాల్ డోర్ బోల్ట్ పని చేయడం లేదని తమ విచారణలో బయటపడినట్లు పేర్కొంది.బాధితురాలిని చిత్రహింసలు పెడుతున్న సమయంలో సెమినార్ హాల్ లోపల నుంచి వచ్చిన శబ్దాలు ఎవ్వరికీ వినిపించకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేసింది.'సెమినార్ హాల్ డోర్ బోల్ట్ విరిగిపోయింది. నేరం జరుగుతుండగా ఎవరూ లోనికి రాకుండా ఉండేందుకు హాల్ బయట నిల్చొని ఎవరైనా సహకరించారా' అనే కోణంలో విచారణ చేపడుతున్నట్లు సీబీఐ వెల్లడించింది. ఈ విషయాన్ని నిర్ధరించేందుకు సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. బాధితురాలిని చిత్రహింసలు పెడుతున్న సమయంలో సెమినార్ హాల్ లోపల నుంచి వచ్చిన శబ్దాలు ఎవ్వరికీ వినిపించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించిందని తెలిపింది.ఆర్జీ కర్ ప్రిన్సిపల్‌పై అవినీతి ఆరోపణల కేసు.. సీబీఐకి బదిలీగొళ్లెం పనిచేయకపోవడం గురించి ఇంటర్న్‌లు, జూనియర్ డాక్టర్ సిబ్బంది తమ విచారణలో బయటపెట్టినట్లు సీబీఐ వెల్లడించింది. దీంతో బోల్ట్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బాధితురాలు ఆగస్టు 9న తెల్లవారుజామున 2 నుంచి 3 గంటల మధ్య హాల్‌లోకి ప్రవేశించిందని డ్యూటీలో ఉన్న వైద్యుడు చెప్పినట్లు అధికారులు తెలిపారు. కేసుకు సంబంధించి మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను శుక్రవారం సీబీఐ ప్రశ్నించింది. మరోవైపు కేసులో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌కు కోల్‌కతాలో ప్రత్యేక న్యాయస్థానం 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

# విశాఖ తీరంలో కాంక్రీట్ నిర్మాణాలపై తీసుకున్న చర్యలేంటి?: హైకోర్టు




అమరావతి: విశాఖ సీఆర్‌జడ్ ప్రాంతంలో నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని అధికారులను హైకోర్టు ప్రశ్నించింది. వెంటనే స్టేటస్ రిపోర్టు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది.సీఆర్‌జడ్ -1 ప్రాంతంలో కాంక్రీట్ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది.విశాఖ జిల్లా భీమునిపట్నం పరిధిలో సీఆర్‌జడ్ నిబంధనలు ఉల్లంఘించి కాంక్రీట్ నిర్మాణాలు జరుగుతున్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు

దీనిపై వెంటనే నివేదిక ఇవ్వాలని జీవీఎంసీ కమిషనర్, విశాఖ జిల్లా కలెక్టర్, భీమునిపట్నం తహశీల్దార్‌కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. సముద్ర తీరానికి అతి సమీపంలో చేపడుతున్న శాశ్వత నిర్మాణాలను తక్షణం నిలిపివేయాలని, దీనిపై వెంటనే నివేదిక ఇవ్వాలని గతంలోనే న్యాయస్థానం ఆదేశించింది.ఖ

# గుర్తింపు కోసం డబ్బులు వెదజల్లిన యూ ట్యూబర్ అరెస్ట్



హైదరాబాద్: సామాజిక మాధ్యమాల్లో గుర్తింపు కోసం జనం మధ్యలో డబ్బులు వెదజల్లుతూ.. ఆ వీడియోలు 'ఇన్‌స్టాగ్రాం'లో పోస్టు చేసిన యువకుడిని కూకట్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు.మోతీనగర్ పరిధి పర్వత్‌నగర్‌కు చెందిన వంశీ పవర్(24) అలియాస్ హర్ష యూట్యూబర్. ఇన్‌స్టాగ్రాంలో ఖాతా తెరిచి తరచూ పలు అంశాలపై మాట్లాడుతూ వీడియోలు పోస్టు చేస్తుంటాడు. ఇటీవల పలుచోట్ల నగదు దాచిపెడుతూ ముందుగా వచ్చి డబ్బులు తీసుకుని లబ్ధి పొందాలని ఫాలోవర్స్‌కు సూచనలు చేస్తూ లైవ్ వీడియోలు చేశాడు.అంతటితో ఆగకుండా పలుచోట్ల జనంలోకి వెళ్లి ఒక్కసారిగా నోట్లను విసిరేయడం.. ఆ వీడియోలను ఇన్‌స్టాలో పోస్టు చేయడం చేశాడు. జూన్‌లో కూకట్‌పల్లి మెట్రోస్టేషన్ సమీపంలో నోట్లను గాల్లోకి విసిరేశాడు. వాటిని ఏరుకోవడానికి జనం గుమిగూడటం వంటి దృశ్యాలు ఇన్‌స్టాలో దర్శనమిచ్చాయి.

ఆ వీడియోలు వైరల్‌గా మారడంతో నిందితుడిపై కూకట్‌పల్లి పోలీసులు 'న్యూసెన్స్' కేసు నమోదు చేశారు. శుక్రవారం నిందితుడిని అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. సోషల్ మీడియా వీడియోలు, రీల్స్ కోసం ప్రజలకు ఇబ్బంది కలిగేలా వ్యవహరిస్తే కఠినమైన కేసులతో చట్టాలు స్వాగతం పలుకుతాయి.. తస్మాత్ జాగ్రత్త అని హైదరాబాద్ పోలీసులు హెచ్చరించారు.

# నాకు నువ్వు నీకు నేను అన్నట్లుగా గైర్హాజరుకు సహకరించుకుంటున్న తోటి డాక్టర్ లు

- ఓపి డ్యూటీ సమయాలు పాటించని వైద్యులు
- ఓ పి సమయాలు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు
- ఓపి డ్యూటీ సమయం మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకేనని డిసైడ్ చేసిన ఓ డాక్టర్




జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 23 : స్థానిక జగిత్యాల పట్టణంలో గల ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి లో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వైద్యులు ఓ పి డ్యూటీ లను నామమాత్రంగా నిర్వహిస్తూ, వివిధ రకాల విషజ్వరాలు, డెంగ్యూ జ్వరాల బారిన పడిన ప్రజల అస్వస్థతలను గాలికి వదిలి ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తూ శాఖా ఆదేశాను సారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఓపి చూడవలసిన వైద్యులు నిర్లక్ష్యం వహిస్తూ ఉన్నత స్థాయి అధికారుల క్షేత్రస్థాయి అధికారుల ఆజ్ఞలను ఏమాత్రం పాటించకుండా ఇష్టారాజ్యంగా వైద్యులు ఎవరికి వీలైన సమయంలో వారు విధి నిర్వహణకు వచ్చి సుమారు మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల నుండి 12 45 లోపు డ్యూటీలు ముగించుకొని ఓ పి పేషెంట్లు ఉన్నప్పటికిని వారిని గాలికి వదిలి డ్యూటీ నుంచి నిష్క్రమించడం కడు శోచనీయం. సుమారు 12 గంటల 30 నిమిషాలకు విష జ్వరాల బారిన పడిన కొందరు రోగులు ఓపి రసీదు రాయించుకొని వచ్చి రూమ్ నెంబర్ 11 కు వచ్చి తాళం వేసి ఉన్న గది ని చూడగానే రోగులు ఆశ్చర్య పోయారు. ఈ విషయం తెలిసిన రోగి తరపు బంధువు సివిల్ ఆస్పత్రి సూపరిండెంట్ ను చరవాని ద్వారా ఓపి డ్యూటీలు నిర్వర్తించకుండా మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాల వరకే వెళ్లిపోయిన డాక్టర్ల గురించి మాట్లాడగా ,ఆ డాక్టర్ ల గురించి మీకెందుకు (సి ఓ టి) లో ఆర్థో డాక్టర్ ఉంటారు వెళ్లి చూపించుకొమ్మని తెలుపగా సి ఓ టి కి వెళ్లిన ఓ పేషంట్ మీరు ఆర్థో డాక్టర్ కదా ఎండి జనరల్ మెడిసిన్ చూడవల సిన మమ్మల్ని మీరు ఎలా చూస్తారని ప్రశ్నించగా, మాకు మా పై అధికారులు చెప్పారు వీలైతే చూయించుకోండి లేకపోతే వెళ్ళే వెళ్లిపోమని, 12 మధ్యాహ్నం 12:30 వరకు మాత్రమే ఓపీలు చూడబడతాయి మీరు ఆలస్యంగా వచ్చి (ఎం డి జనరల్ మెడిసిన్ డాక్టర్) చూడాలి అంటే ఎలా అని అబద్దా లు చెప్తూ బుకాయించగా ఆసుపత్రి గోడ పైన గల ఓపి డ్యూటీల వివరాల ఫోటోను చూపించగా చేసేది ఏమీ లేక నిశ్శబ్దం వహించాడు. ఓపీ సమయాలు పాటించని వైద్యుల గురించి నన్ను అడగవద్దు మీకు ఇష్టం ఉంటే ఓపిజి చేయించుకోండి లేదా ఇక్కడి నుండి వెళ్ళండి అని దబాయి ంచగా చేసేది ఏమీ లేక విష జ్వరాలు సోకిన పేషెంట్లు, తూతూ మంత్రంగా రాసిన మందులను తీసుకొని ఇంటి బాట పట్టారు. అసలు విషయానికి వెళితే విష జ్వరాల సోకిన పేషెంట్లకు ఎలాంటి రక్త పరీక్షలు చేయించకుండానే తనకు తోచిన మందులను రాసి పంపించిన పేషంట్ల పరిస్థితి రేపటి రోజు ఏంటోనని ఓ ప్రశ్నార్ధకం?

ఇకనైనా క్షేత్రస్థాయి అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి విష జ్వరాలు, డెంగ్యూ విస్తారంగా వ్యాపించిన ఈ సమయంలో, ఖచ్చితంగా శాఖ నిర్దేశిత ఓపి సమయాలు పాటించేలా చూసుకోవాలని జగిత్యాల జిల్లా ప్రజలు విద్యావంతులు కోరుతున్నారు.

# బంగారు తెలంగాణ పాలన లో ఉద్యోగుల భవితకు ఉరి

- ప్రజా పాలన లో చేరాలి పాత పెన్షన్ దరి
- నల్ల బ్యాడ్జీలతో నిరసన

- టీఎస్సిపిఎస్ఈయూ యూనియన్ జిల్లాఅధ్యక్షుడు



జగిత్యాల ప్రతినిధి, ( మన వెలుగు ) ఆగస్టు 23 : తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకీ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించా లని టీఎస్సిపిఎస్ఈయూ యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్ శుక్రవారం డిమాండ్ చేశారు. తెలంగాణ స్టేట్ సీపీయస్ ఎంప్లాయిస్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ మద్దతుగా పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం ఆగష్టు 23న నిర్వహించిన బ్లాక్ డే సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రం జయశంకర్ విగ్రహాము వద్ద బిజీవో 28 దగ్ధం, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.జిల్లా అధ్యక్షులు గంగాధరి మహేష్ మాట్లాడు తూ.. తెలంగాణ ఏర్పడిన కొత్తలో పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్మెంట్ అథారిటీ నుంచి మీ తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులకు సీపీఎస్ ను కొనసాగిస్తారా, పాత పెన్షన్ ను పునరుద్దరిస్తారా అని లేఖ పంపితే ఉద్యోగుల స్నేహ పూర్వక పార్టీ అనే ఆనాటి ప్రభుత్వం ఉద్యోగులతో గాని ఉద్యోగ సంఘాలతో కానీ చర్చించ కుండానే సీపీయస్ విధానంలోనే కొనసాగిస్తామని 2014 ఆగస్టు 23న జీవో ఎం. ఎస్. నెంబర్ 28 ద్వారా ఉత్తర్వులు ఇచ్చి తెలంగాణ ఉద్యోగులను నిండా ముంచారని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన నాడు ఉన్న సీపీయస్ ఉద్యోగులు లక్ష పదిహేడు వేల మందికి ఒక్క ప్రభుత్వ ఉత్తర్వుతో అందరి నోట్లో మట్టి కొట్టారని, గత ప్రభుత్వం సీపీయస్ విధానాన్ని కొనసాగిస్తూ అగ్రిమెంట్ చేసుకున్న రోజుకు నిరసనగా ఆగస్టు 23ని ఉద్యోగుల పాలిట చీకటి రోజుగా భావించి బ్లాక్ డే జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో సీపీఎస్ విధానం రద్దు చేస్తామని మాట ఇచ్చిందని, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారం లేని సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరణకు కాలయాపన చేయకుండా వెంటనే సీపీఎస్ రద్దుకు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి విన్నవి ంచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు నేను పవన్ , గొల్లపల్లి మహేష్ గౌడ్, సందుపట్ల రమేష్, భోగ శ్రీనివాస్, కొత్త వంశీ, రవి ,రాజేంద్రప్రసాద్ శ్రీనివాస్, విజయ్, శంకర్, సుధాకర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.